Registered No. HSE/49.

[Price : Rs.1-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 23] AMARAVATI, MONDAY, NOVEMBER 13, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 13th November, 2017.

### L. A. BILL No. 23 of 2017

### A BILL FURTHER TO AMEND Dr. Y.S.R. HORTICULTURAL UNIVERSITY ACT, 2007.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows:-

Short title and commencement.

1. (1). This Act may be called Dr. Y.S.R. Horticultural University (Second Amendment) Act, 2017.

(2) It shall come into force on such date, as the Government may, by notification, appoint.

Amendment of section 26. Act No. 30 of 2007.

2. In Dr. Y.S.R. Horticultural University Act, 2007, in section 26, in sub-section (1)

(1) For clause (i), the following clause shall be substituted, namely,-

"(i) Chief Secretary to the Government of Andhra Pradesh."

(2) In clause (ii), the following words shall be added at the end, namely,-

"Who shall be of eminence in the sphere of Horticulture Science and shall not be connected in any manner with this University or its colleges and shall not be below the rank of Vice-Chancellor.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The proposal relates to amend Dr.Y.S.R.Horticultural University Act, 2007. At present, as per section 26(1) of Dr.Y.S.R.Horticultural University Act, the Vice- Chancellor shall be a whole time officer in the University and shall be appointed by the Chancellor from the panel of eminent Scientists in Horticulture /Agriculture Sectors drawn by the Search Committee and the Search Committee shall consisit of the following persons :

1. One Nomine of Chancellor
2. One Nominee of the State Government
3. Director General, ICAR or his nominee.

Further Government have decided to change the composition of search Committee for selection of Vice-Chancellor, Dr.YSR Horticultural University Venkatramannagudem, West Godavari District as follows :

1. Nominee of the Chief Secretary to Government.
2. Nominee of the State Government.
3. Director General, ICAR or his Nominee.

It is necessary to amend Dr.Y.S.R.Horticultural University Act, 2007 (Act No.30 of 2007) to implement the above decision duly incorporating certain provisions for changing the composition of the Search Committee. It has therefore become necessary to amend the said act.

The Bill to give effect to the above decision.

**SOMIREDDY CHANDRA MOHAN REDDY**
(MINISTER FOR AGRICULTURE,
HORTICULTURE, SERICULTURE AND
AGRI-PROCESSING)

MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Dr. Y.S.R. Horticultural University (Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**SOMIREDDY CHANDRA MOHAN REDDY**
(MINISTER FOR AGRICULTURE,
HORTICULTURE, SERICULTURE AND
AGRI-PROCESSING)

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati

ఆంధ్రప్రదేశ్ బిల్లులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

2017, నవంబరు 13వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 23వ శాసనసభ బిల్లు

**డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ (రెండవ సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007 యొక్క 26వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో,- 26వ పరిచ్ఛేదమునకు సవరణ. 2007లోని 30వ చట్టము.

(1) ఖండము (i)నకు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

"(i) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి."

(2) ఖండము (ii)లో, చివరన ఈ క్రింది పదములను చేర్చవలెను, అవేవనగా,-

"ఉద్యాన శాస్త్ర రంగములో ప్రసిద్ధిగాంచిన వ్యక్తి అయిఉండి, ఈ విశ్వవిద్యాలయము లేదా దాని యొక్క కళాశాలలతో ఏవిధముగాను సంబంధములేని మరియు వైస్-ఛాన్సలరు హోదాకు తక్కువ కానట్టి వ్యక్తి అయిఉండవలెను.".

## ఉద్దేశాలు - కారణాలు

ఈ ప్రతిపాదన, డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007ను సవరించుటకు సంబంధించినది. ప్రస్తుతము, డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము యొక్క 26(1)వ పరిచ్ఛేదము ననుసరించి, వైస్-ఛాన్సలరు విశ్వవిద్యాలయమునకు పూర్తికాలిక అధికారిగా ఉండవలెను మరియు ఆయన, సెర్చ్ కమిటీచే తయారుచేయబడిన ఉద్యాన/వ్యవసాయ రంగాలలో ప్రసిద్ధి గాంచిన శాస్త్రవేత్తల ప్యానెలు నుండి ఛాన్సలరుచే నియమించబడవలెను. సదరు సెర్చ్ కమిటీ ఈ క్రింది వ్యక్తులతో కూడి ఉండవలెను:

1. ఛాన్సలరుచే నామనిర్దేశితుడు ఒకరు.
2. రాష్ట్ర ప్రభుత్వ నామనిర్దేశితుడు.
3. ఐసీఏఆర్, డైరెక్టరు జనరలు లేదా ఆతని నామనిర్దేశితుడు.

అంతేకాక, పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్నగూడెంలోగల డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము యొక్క వైస్-ఛాన్సలరును ఎంపిక చేయుటకైన సెర్చ్ కమిటీ ఈ క్రింది వారితో కూడి ఉండునట్లు మార్పుచేయుటకు ప్రభుత్వము నిర్ణయించింది:

1. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నామనిర్దేశితుడు.
2. రాష్ట్ర ప్రభుత్వ నామనిర్దేశితుడు.
3. ఐసీఏఆర్, డైరెక్టరు జనరలు లేదా ఆతని నామనిర్దేశితుడు.

సెర్చ్ కమిటీ ఏర్పాటును మార్పుచేయడానికిగాను, కొన్ని నిబంధనలను తగు రీతిగా పొందుపరచడం ద్వారా, పై నిర్ణయాన్ని అమలుపరచుటకు డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007 (2007లోని 30వ చట్టము)ను సవరించవలసిన అవసరం ఏర్పడింది. అందుచే సదరు చట్టమును సవరించవలసిన అవసరం ఏర్పడింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,
వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ
మరియు వ్యవసాయ-ప్రాసెసింగు శాఖల మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

**సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,**
వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ
మరియు వ్యవసాయ-ప్రాసెసింగు శాఖల మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati